



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 05 ఆగష్టు 2025


# ఐక్యతకు చిహ్నం భారత్

◆ గీతం జాతీయ చర్చాగోష్ఠి ప్రారంభోత్సవంలో గౌరవ తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ..






**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**
భిన్నంలో ఏకత్వంతో పాటు ఐక్యతకు చిహ్నం భారత్ అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ. జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని రాజకీయ శాస్త్ర (ప్రొలిటికల్ సైన్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల 'సర్దార్ వల్లభాయ్ పటేల్, రైతులు చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు జాతీయ చర్చాగోష్ఠిని సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలనలతో లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్–ఎస్ఆర్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం తరువాత 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ అద్భుతమైన పాత్రను వివరించారు. రైతు ఉద్యమాలకు పటేల్ చేసిన సేవలు అంతగా వెలుగులోకి రాలేదన్నారు. చారిత్రాత్మక వార్రోలి సత్యాగ్రహం (1928)లో పటేల్ నాయకత్వాన్ని, రైతులు, భూమిలేని కార్మికుల సాధికారత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామీణ భారతదేశం జాతికి ఆత్మగా మిగిలిపోతుందని చెప్పారు.రైతులు, జాతీయ ఐక్యత పట్ల పబేల్ దృక్పథంపై ఈ చర్చాగోష్ఠిలో విలువైన చర్చలకు దారితీస్తుందని గవర్నర్ విశ్వాసం వ్యక్తం చేశారు. మన జీవితాలను పేదలు, అణగారిన వర్గాలతో పంచుకోవడంలో ఆనందం ఉంది అని శ్రీ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. అంతకు ముందు, శ్రీ జిష్ణుదేవ్ వర్మ, మహాత్మా గాంధీకి విగ్రహానికి పూలుచల్లి నివాళులు అర్పించి, ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవ

మిగతా 7 లో..

### గండి చెరువు వాగు కబ్జాలపై
# కలెక్టర్ ఆగ్రహం...

- ◆వారం రోజుల్లోపే పూర్తి నివేదిక ఇవ్వాలి...
- ◆9 మీటర్ల వెడల్పుతో ఉన్న వాగులో అక్రమ నిర్మాణాలు...
- ◆వాగుకు రెండు పక్కల 30 అడుగులు ఖాళీగా ఉంచాలి...
- ◆వాగుని నాశనం పట్టిస్తున్న పరిశ్రమ యాజమాన్యం...
- ◆వాగు కబ్జాపై ప్రచురితమైన సూర్య కథనం...
- ◆రెండు శాఖల అధికారుల పరుగులు...
- ◆ఇరిగేషన్ శాఖలో.... టెన్షన్ టెన్షన్...

**నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన**

**అమీన్ పూర్ మేజర్ న్యూస్.....సంగారెడ్డి జిల్లా :**
అమీన్ పూర్ మండల పరిధిలోని గండి చెరువు, వరద వాగుని పూడ్చి , కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడు తున్నారు.వాగు కబ్జాపై, సూర్య దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనం పై, జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులపై సీరియస్ అయ్యారు.వెంటనే



మిగతా 2 లో..

### ప్రజావాణి అర్జీలను
# తక్షణమే పరిష్కరించాలి

◆ **జిల్లా కలెక్టర్ హైమావతి**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన 157 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజావాణి





మిగతా 2 లో..

### జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల
# పనితీరు ఆదర్శం

- ◆ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వేగం పెంచాలి
- ◆ నిరంతరాయ విద్యుత్ సరఫరా దిశగా పటిష్ట చర్యలు
- ◆ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- ◆ ఫ్రైడే డ్రై డే సమర్థవంతంగా అమలు కావాలి
- ◆ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



2 లో..

# జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

చేగుంట మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించిన జిల్లా కలెక్టర్ సోమవారం చేగుంట మండలంలో కసాన్ పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను, పరిశీలించారు. ముందుగా మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధన విధానాన్ని స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శవంతంగా నిలుస్తాయన్నారు. గర్భిణీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడేది లేదని ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలన్నారు, అనంతరం ఇందిరమ్మండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ పేదవారికి సొంత ఇంటి కల నెరవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని అత్యంత నిరుపేదలకు అన్ని అర్హతలు పరిశీలించి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరితగతిన ఇండ్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పర్యటించి ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసర పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలను, పంచాయతీ సెక్రెటరీ, ఆశ కార్యకర్తలకు వివరిస్తూ మీరు నిల్వ లేకుండా చూడాలని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించేందుకు ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు, ఫాగింగ్ చేయించాలన్నారు. తదుపరి విద్యుత్ సబ్స్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యే విధానాన్ని సంబంధిత విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు నిరంతరాయ విద్యుత్ అందించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని సబ్ స్టేషన్ లో సమస్యలు తలెత్తకుండా అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# గండి చెరువు వాగు కబ్జాలపై కలెక్టర్ ఆగ్రహం...

(మొదటి పేజీ తరువాయి..)

సోమవారం గండి చెరువుకు పరుగులు పెట్టిన,రెండు శాఖల అధికారులు,తాసిల్దార్ వై. వెంకటేష్ , ఆర్ ఐ రఘునాథరెడ్డి, సర్వేయర్ సిద్ధులు,ఇరిగేషన్ శాఖ అధికారులు భీమ్, రామస్వామి, విశ్వం పాల్గొని గండి చెరువు వాగులో నిర్మించిన అక్రమ నిర్మాణ స్థితిగతులను పరిశీలించారు.తక్షణమే వాగు నిర్మాణంపై వారాంతంలో నివేదిక అందజేస్తామని తెలిపారు.వరద వాగును అక్రమించి, ఏలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే, పట్టించుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు, మౌనం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గండి చెరువు 24 గంటలు, అలుగు పారకం కొనసాగుతూనే ఉంటుంది.కాజిపల్లి, గడ్డపోతారం, అల్లి నగర్,పరిశ్రమల నుండి నిత్యం వ్యర్థాలతో, కాలుష్య జలాలు రావడంతో గండి చెరువు ఎప్పుడూ చూసిన ఫుల్లుగా, నిండుకుండలా దర్శనమిస్తుంది.గండి చెరువు అలుగు నిత్యం పారుతూనే ఉంటుంది కాబట్టి. వాగులో అక్రమ కట్టడాలు నిర్మించడంతో వాగు ఉదృతంగా నీరు ప్రవహించినప్పుడు, ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి నెలకొంటుంది. వాగులో నిర్మాణాలు, వాగు నీరు ప్రవాహానికి నిర్మాణాలు ఎలా ఉంటాయి, అవి, కూలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గండి చెరువు, నుంచి మరొక చెరువుకు అనుసంధానంగా, అలుగు ద్వారా పారకం నీరు సుల్తాన్పూర్, దయారా, కిష్టారెడ్డిపేట్ ,పటేల్ గూడ ఉన్న కాలువల ద్వారా చెరువులోకి నీరు ప్రవహిస్తుంది. తొమ్మిది మీటర్ల వెడల్పుతో ఉన్న వాగు కాస్త మూడు మీటర్లకే పరిమితమైంది. 9 మీటర్లు ,30 అడుగులు రెండు పక్కల నుంచి ఖాళీగా ఉంచాలి,పరిశ్రమ యాజమాన్యం, అదంతా జాంతానై అంటూ, వంటేద్దు పోకడ పోతూ వాగుని పూర్తిగా నామరూపాలుగా, లేకుండా చేస్తున్న వైనం.

తెలంగాణ ప్రభుత్వం.. చెరువులు, కుంటలు, వాగులు, నాళాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టితే కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

అమీన్ పూర్ మండల పరిధిలోనీ, గండి చెరువు వరద వాగుని, కబ్జా చేసి నిర్మాణం చేపట్టుతుంటే చర్యలు, తీసుకోవాల్సిన అధికారులే పరిశ్రమల యాజమాన్యులకు వత్తాసు పలుకుతున్నారు.

తక్షణమే ఐడ్రా అధికారులు గండి చెరువు వాగు అక్రమ నిర్మాణాలపై కొరడా ఒలిపించాలి అని వేడుకుంటున్నారు గ్రామస్తులు,

తాసిల్దార్ వై.వెంకటేష్ వివరణ కోరగా... జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, గండి చెరువు వాగుని పరిశీలించాను, ఇరిగేషన్ శాఖ అధికారులను ఐదు రోజులలో పూర్తి నివేదిక ఇవ్వమని తెలిపాను, నివేదిక ఇవ్వని ఏడల, గ్రౌండ్ స్టేటస్ పై విజిట్ చేసి రెవెన్యూ రికార్డు ప్రకారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు.



# ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం కలిగించడమే ప్రధాన లక్ష్యమని, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదికలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం కొండాపూర్ మండల యువత అధ్యక్షునిగా గొల్ల రాములు

**కొండాపూర్, మేజర్ న్యూస్**



గిర్మాపూర్ గ్రామానికి చెందిన గొల్ల రాములు కురుమ సంఘం కొండాపూర్ మండల యువత అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షుడు శ్రీకాంత్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ "జిల్లా నాయకత్వం, సంఘం పెద్దలు నాపై ఉంచిన విశ్వాసానికి ఎంతో కృతజ్ఞుడను. సంఘం బలోపేతానికి ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, యువతను చైతన్యవంతం చేస్తాం," అని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుల డాక్టర్ శ్రీహరి. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుష్ప నగేష్. సంఘ సీనియర్ నాయకులు. పైతార సాయికుమార్. సంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు శ్రీకాంత్. కురుమ సంఘ పెద్దలు యువత నాయకులు పాల్గొన్నారు

# ఉత్సాహం తో ప్రజలకు సేవలు అందించాలి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

## పోలీస్ కమీషనర్..... అనురాధ



ఎస్ఐ నుండి సీఐగా ప్రమోషన్ పొందిన కంట్రోల్ రూమ్ ఎస్ ఐ పరుశరాములు సోమవారం రోజున పోలీస్ కమిషనర్ అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. సిఐ గా ప్రమోషన్ పొందినందుకు ఆయన ను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైడే

అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పటిష్టంగా అమలు

జిల్లాలో డెంగ్యూ ,మలేరియా దరిదాపులకు కూడా రావద్దు

అధికారులు సిబ్బంది సమయపాలన

జవాబుదారీతనం , వ్యవహరిస్తూ పారదర్శక సేవలే లక్ష్యంగా పనిచేయాలి

అన్ని శాఖలలో సిబ్బంది మూమెంట్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలి

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

ముఖ్య అతిథుల సమావేశాలు నిర్వహించినప్పుడు సమగ్ర సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలి

జిల్లా సమర్ధ పాలనే లక్ష్యంగా వివిధ శాఖల అధికారుల సమావేశంలో కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

నేటి నుండి ఐదు రోజులపాటు జిల్లాలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ద్వారా డ్రై డే పటిష్టంగా అమలు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయ అధికారులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధి నిర్వహణలో జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది మూమెంట్ రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని, సిబ్బంది సమయపాలనపై పటిష్ట నిఘా ఉంచాలన్నారు సమయపాలనగా విధులు నిర్వహించని వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పు అన్నారు, జిల్లాలో డెంగ్యూ మలేరియా దరిదాపులకు చేరకుండా ఐదు రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి డ్రై డే సమర్థవంతంగా అమలు పరిచి ఇందులో భాగంగా ఇంటింటికి పంచాయతీ సెక్రెటరీ, ఆశ, ఏఎన్ఎం, హెల్త్ డిపార్ట్మెంట్ సమన్వయంతో నీరు నిల్వ ఉండకుండా చూడటం, ఆదిలోనే సీజనల్ జ్వరాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవడం,నట్లయితే దోమల లార్వాలను నిర్మూలించి సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ




పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ను మండల ప్రత్యేక అధికారులు సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల నిర్వహణ తీరును ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా తెలుసుకొని నివేదికలు అందజేయాలన్నారు. విద్యా విభాగం ద్వారా అన్ని ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత లో భాగంగా భోజనానికి ముందు సబ్బుతో చేతులు కడుక్కోవడం పిల్లలకు అలవాటుగా మారాలని ఆ దిశగా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. తద్వారా టైఫాయిడ్ జ్వరాల బారిన పడకుండా పిల్లలను రక్షించవచ్చు అన్నారు. ముఖ్య అతిథుల సమావేశాలు నిర్వహించినప్పుడు ఆయా శాఖల సమగ్ర సమాచారం సిద్ధంగా ఉండాలన్నారు, కలెక్టరేట్ కార్యాలయ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించినట్లయితే రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికం

ఉచితం, ఎక్కువ లాభం అంటే మోసం అని గ్రహించాలి

సైబర్ నేరల పైన అవగాహనా, అప్రమతతే ముఖ్యం

ఆశ, అత్యాశలే కారణం.

జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా ఉన్నారని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరలు కూడా వేగంగా పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ గారు అన్నారు.ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. బ్యాంకు అధికారులమని ఫోన్ చేస్తే నమ్మవద్దని, మీకు ఏమైనా అనుమానం ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించలన్నారు.అదేవిధంగా ప్రజలు సామాజిక మాధ్యమాలలో కనిపించే లోన్ అప్లికేషన్ ద్వారా లోన్లు తీసుకోవద్దని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కాల్ చేసి లోన్ ఇస్తామని చెప్తే నమ్మి మోసపోవద్దని, మీ వ్యక్తిగత వివరాలను ఎవరికి చెప్పకుండా ఉండాలన్నారు. మనకు జాబ్ ఇచ్చేవారు మనకు డబ్బులు ఇస్తారు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతారు అనే విశయాన్ని గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు. కళ బృందం ద్వారా కాలేజ్ లలో, గ్రామాలలో ఎన్నో అవగాహనా కార్యక్రమలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరల పైన అవగాహనా కలిగి ఉండాలన్నారు.సైబర్ నేరగళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన అప్రమత్తతే ముఖ్యమని అన్నారుఇపుడు సమాజంలో మల్టిలెవెల్ మార్కెటింగ్ ఫ్రాడ్స్, ఇన్వేస్టెంట్ ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, లొన్ యాప్ ఫ్రాడ్స్, %ఖజూఎ శ్రీఅఅఎం% ద్వారా జరిగే ఫ్రాడ్స్, ఎక్కువగా జరుగుతున్నాయాని అన్నారు.ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.



## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం..

### నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి అన్నారు... సోమవారం పెద్ద శంకరంపేట లో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నారాయణఖేడ్ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. బిజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ. నాయకులు అనిల్ కుమార్ రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**



నూతన దేవాలయాల నిర్మాణాలకు, పురాతన ఆలయాల జీర్నోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నాగేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష: డిఆర్ఓ పద్మజరాణి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) పద్మజ రాణి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ముందస్తు సన్నాహక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు, మెడికల్ టీమ్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, బహిరంగ మైదాన ఏర్పాట్లు తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, విద్య, ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాయికోడ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లో మంజూరైన ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ సోమవారం నాడు చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా నిర్మించుకొని సకాలంలో బిల్లులు పొందాలని వారు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో వీర భద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, డాక్టర్ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి




## జిల్లా కలెక్టర్....హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

నులిపురుగుల నివారణకు 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. ఈనెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో అదనపు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మరియు అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు 2,29,361 మంది ఉన్నారని వారికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 2461 కేంద్రాల ద్వారా ఈనెల 11 న అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని, ప్రభుత్వ/ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా వైద్య ఆరోగ్య సిబ్బందిచే వేయడం జరుగుతుందని అన్నారు. నులిపురుగులలో ఎలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు ఉంటాయని ఇవి పిల్లలు ఆరుబయట వట్టితో ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయుట వలన, అపరిశుభ్ర పరిసరాల వలన ఇవి సంక్రమిస్తాయని పిల్లలలో నులిపురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత, చురుకుదనం, పోషకాహార లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియు ఆందోళన ,కడుపునొప్పి వికారము మరియు విరేచనాలు లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయని తెలిపారు. దీనివలన పిల్లలు ఏకాగ్రత కోల్పోతారని, పని సామర్థ్యం తగ్గిపోతుందని, హాజరు శాతం తగ్గిపోవడం , పిల్లల్లో కడుపునొప్పి ఇలాంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు, ఈ మాత్రల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు కలగవని, ఈ నెల 11 నాడు మాత్రలు తీసుకొనని పిల్లలకు ఈ నెల 18 న ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయబడుతుందని, ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంలో విద్యాశాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల తోపాటు అన్ని శాఖలు సమన్వయంతో పాల్గొని అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజలు మాత్రలు 100% పంపిణీ జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, ప్రతి అంగన్వాడి సెంటర్, ప్రతి కాలేజీలో ఒకరు విధిగా ఆల్బెండజోల్ మాత్రలను అందించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని, పిల్లలు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మాత్రమే ఈ మాత్రలు వేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా పర్యవేక్షించాలని డీఈవో, డిస్టిక్ ఇంటర్మీడియట్ అధికారి మరియు జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో, పట్టణ స్థాయిలో టామ్ టామ్ చేయడం ద్వారా ప్రజలందరికీ నులిపురుగుల నిర్మూలన దినం పైన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్ మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని రకాలుగా వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని, క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని, రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ , డిప్యూటీ జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్,లక్ష్మీ కాంత్ రెడ్డి, రంగనాథ్ స్వామి విద్య శాఖ, శ్రీనివాస్, డాక్టర్ చందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

## జిల్లా కలెక్టర్....హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

నులిపురుగుల నివారణకు 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. ఈనెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో అదనపు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మరియు అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు 2,29,361 మంది ఉన్నారని వారికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 2461 కేంద్రాల ద్వారా ఈనెల 11 న అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని, ప్రభుత్వ/ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా వైద్య ఆరోగ్య సిబ్బందిచే వేయడం జరుగుతుందని అన్నారు. నులిపురుగులలో ఎలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు ఉంటాయని ఇవి పిల్లలు ఆరుబయట వట్టితో ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయుట వలన, అపరిశుభ్ర పరిసరాల వలన ఇవి సంక్రమిస్తాయని పిల్లలలో నులిపురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత,చురుకుదనం, పోషకాహార లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియు ఆందోళన ,కడుపునొప్పి వికారము మరియు విరేచనాలు లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయని తెలిపారు. దీనివలన పిల్లలు ఏకాగ్రత కోల్పోతారని, పని సామర్థ్యం తగ్గిపోతుందని, హాజరు శాతం తగ్గిపోవడం , పిల్లల్లో కడుపునొప్పి ఇలాంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు, ఈ మాత్రల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు కలగవని, ఈ నెల 11 నాడు మాత్రలు తీసుకొనని పిల్లలకు ఈ నెల 18 న ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయబడుతుందని, ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంలో విద్యాశాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల తోపాటు అన్ని శాఖలు సమన్వయంతో పాల్గొని అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజలు మాత్రలు 100% పంపిణీ జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, ప్రతి అంగన్వాడి సెంటర్, ప్రతి కాలేజీలో ఒకరు విధిగా ఆల్బెండజోల్ మాత్రలను అందించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని, పిల్లలు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మాత్రమే ఈ మాత్రలు వేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా పర్యవేక్షించాలని డీఈవో, డిస్టిక్ ఇంటర్మీడియట్ అధికారి మరియు జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో, పట్టణ స్థాయిలో టామ్ టామ్ చేయడం ద్వారా ప్రజలందరికీ నులిపురుగుల నిర్మూలన దినం పైన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్ మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని రకాలుగా వైద్య ఆరోగ్యశాఖ



### ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో

# ఆల్బెండజోల్ మోతాదు తప్పనిసరి

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.**

**జిల్లాలో టార్గెట్ 100% మందుల పంపిణీచేయాలి**

**జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అధ్యక్షత , వివిధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం ఆగస్టు 11న, మాప్-అప్ డే ఆగస్టు 18న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 406494 మంది పిల్లలకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు పంపిణీ చేయాల్సి ఉందని



పేర్కొన్నారు. 1-2 ఏళ్ల పిల్లలకు సగం మాత్ర, 2-3 ఏళ్ల వారికి పొడి చేసి ఒక మాత్ర, 3 సంవత్సరాలు పైబడిన వారికి ఒక మాత్ర నేరుగా మింగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిల్లవాడికీ పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో టీచర్ల సమక్షంలో మాత్రలు మింగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఖాళీ కడుపుతో కాకుండా, భోజనం చేసిన తర్వాత మాత్రలు మింగించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108, 104 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు . అన్ని లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. నాగనిర్మల, ఇమ్యునైజేషన్ ఇంచార్జి అధికారి డా. శశాంక్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమం...

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :**



మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపుమేరకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు సదాశివపేట మండల బిజెపి అధ్యక్షులు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని నందికంది గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రం ఇస్తూ మిస్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు సదాశివపేట మండల ప్రబరి ద్వారక రవి విచ్చేసి వారు మాట్లాడుతూ మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన పనులు ప్రజలకు చెప్పడం జరిగింది. రాష్ట్రంలో కిందిస్థాయి నుండి ఎమ్మెల్యే, ఎంపీ వరకు బిజెపి నాయకులు ఉంటేనే తెలంగాణ ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని చెప్పడం జరిగింది. కావున రాబోయే స్థానిక గ్రామపంచాయతీ మున్సిపాలిటీ ఎలక్షన్లలో బిజెపి నాయకులను గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగన్నాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి హరిష్, మండల ఉపాధ్యక్షులు రమేష్, విఠల్ మండల నాయకులు నాగరాజు, సుభాష్, కాశీనాథ్, శ్రీకాంత్, ప్రసాద్, మధు, శ్రీ కృష్ణ, శ్రీకాంత్, యువ మోర్చా నాయకులు అభిలాష్, సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, బూత్ అధ్యక్షులు రామకృష్ణ, రాజు, మరియు వంశీ, ప్రతాప్, భాలు, అభిలాష్, కృష్ణ, రాహుల్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 57 ఫిర్యాదులు... డి ఆర్ ఓ పద్మజ రాణి

**సంగారెడ్డి మేజర్ న్యూస్.....**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డి ఆర్ ఓ పద్మజ రాణి అధికారులకు ఆదేశించారు. సోమవారము ,జిల్లా కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమానికి 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డి ఆర్ ఓ పద్మజ రాణి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి లకు విన్నవిస్తూ వివిధ సమస్యలకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం 2.5 లక్షల ఎల్ఓసి మంజూరు..

### ప్రజలకు తోడుగా నిలిచిన... ఎమ్మెల్యే

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

కార్పొరేట్ వైద్యం కోసం అవసరమైన ఎల్ఓసిని బాధితులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత, మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి, పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కుమ్మరి బసవరాజ్ కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... అవసరమైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో ఉపయోగించు కునేందుకు అందజేశాం అని ఆయన తెలిపారు.ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు, ఇది పెద్ద సహాయంగా నిలుస్తుంది, అని స్పష్టం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి ,దశరథ్ రెడ్డి ,పాండు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



: సదాశివపేట పట్టణం 18వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం నాడు భూమిపూజా కార్యక్రమం, ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆదేశాలమేరకు మరియు రాష్ట్ర టిజిఐఐసి ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సూచన మేరకు వార్డుకి సంబంధించిన 10 మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్, సాబేర్, వసీం, శజ్జి, కళావతి, వార్డు ఆఫీసర్ నిఖిల్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్డుకు స్వచ్ఛందంగా ఓ పరిశ్రమ మరమ్మత్తులు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం ఎండ్రిచ్ పారిశ్రామిక వాడలోని రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణ ఇబ్బందులను గమనించిన ఓ పరిశ్రమ యజమాన్యం స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. సోమవారం ఈ మేరకు ఆ పరిశ్రమ సొంత నిధులతో గుంతలు పడ్డచోట్ల రాళ్లు, కంకర, సిమెంట్ వేసి మరమ్మత్తులు చేయించారు. వర్షాకాలం ఈ రోడ్లపై ప్రయాణం ఇబ్బందికరంగా మారడంతో మరమ్మతులకు పూనుకున్నారు. రోడ్డును బాగు చేయడంపై ప్రయాణికులు కార్మికులు పరిశ్రమ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో కన్వర్ పాదయాత్ర

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బీహార్ వాసులు ఆదివారం బోల్ భం కవార్డ్ పేరిట కన్వర్ పాదయాత్రను నిర్వహించారు. శ్రావణమాసంలో నిర్వహించే ఈ పూజల నేపథ్యంలో భాగంగా బొల్లారం మున్సిపాలిటీ నుంచి కొడకంచి శివారులోని అమ్మ చెరువు వద్దకు కాషాయ వస్త్రాలు ధరించి హర హర మహాదేవ అంటూ కొలుస్తూ పాదయాత్ర చేపట్టారు. అనంతరం భక్తులు చెరువు వద్ద పవిత్ర జలాలను సేకరించి తిరిగి బొల్లారానికి పాదయాత్ర నిర్వహించి హర హర మహాదేవ అంటూ మహా శివుడికి పవిత్ర గంగా జలాలతో అభిషేకం పూజలు చేశారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్తర భారతీయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## రాయికోడ్ నూతన ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రాయికోడ్ మండలానికి నూతన ఏపీఎంగా బాలకృష్ణ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు అనంతరం మండల సమాఖ్య బృందం ఆయనకు వెల్కమ్ పలుకుతూ శాలువా మరియు పూలమాల తో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు రాయికోడ్ మండలానికి గత ఐదు సంవత్సరాల నుండి ఏపీఎంగా నిధులు నిర్వహించిన నర్సింలు కు జిల్లా అధికారుల మేరకు దామర గిద్ద మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది ఖాళీ అయిన రాయికోడ్ ఏపిఎం పోస్టుకు జరసంఘం మండలానికి నిధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ జిల్లా అధికారుల మేరకు రాయికోడ్ మండలానికి రావడం జరిగింది మండలానికి ఈ యొక్క కార్యక్రమంలో సీసీ లు యాదప్ప, నర్సింలు, హన్మంతు రేడ్డి, భార్గవి, సిబ్బంది వసంత్ రావు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో సత్తయ్య

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో సత్తయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిర్మాణాలు నిబంధనల మేరకు వేగంగా పూర్తి చేసుకోవాలని, ఇంటి నిర్మాణాల్లో అనుమతుల ప్రకారం సరైన నాణ్యత పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు



# భద్రాచలం కు పాదయాత్ర

### - బిజెపి రాష్ట్ర నాయకుడు వేణుమాధవ్, అనుచర గణం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :**




హిందూ ధర్మంపై జరుగుతున్న అసాంఘిక శక్తుల దాడులను నిరసిస్తూ, హైందవ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని, లోక కళ్యాణమును కాంక్షిస్తూ సదాశివపేట పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ భద్రాచలం సీతారామ చంద్రుల పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర సోమవారం సదాశివపేట పట్టణంలోని కృష్ణానగర్ కాలనీ లో గల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుండి వేద బ్రాహ్మణుల ప్రత్యేక పూజలు, ఆశీర్వచనములతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కొవ్వూరు సంగమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై ఇటీవల దాడులు జరుగుతున్నాయన్నారు. సమాజంలో అలజడిని సృష్టించే అసాంఘిక శక్తుల మూలాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ దేవాలయాలు వాటి ఆస్తులు, హిందూ మహిళలు, సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు హిందువులంతా సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు దేశ్పాండే, కొవ్వూరు సంగమేశ్వర్, ఓదెల మాణిక్ రావు, సర్వోత్తమ శర్మ, వెంకటరమణ ఆచార్య, కొత్త రమేష్, సగ్గం రాములు, పల్లె నాగేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, కుమ్మరి రాజు, బెస్త రాము ,కుమ్మరి రాజు, శ్రీధర్, కంబాలపల్లి ఆంజనేయులు, ఆత్మకూరు రాజు, విజయ్, మాజీ కౌన్సిలర్ గుండు రవి, ఆదిత్యాకులకర్ణి, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, విష్ణు, ద్వారక రవి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తా

### కూతురు పెళ్లి సందర్భంలో కార్యకర్తల కూతుళ్ల పెళ్లిళ్లక ఆర్థిక సాయం హామీ కాంగ్రెస్ కంచుకోటగా సంగారెడ్డిని కంచుకోట నిలబెట్టాలని పిలుపు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జరిగిన కార్యకర్తల సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు. " నియోజకవర్గంలోని క్యాన్సర్ బాధితులను ఆదుకోవడం నా బాధ్యత. ఈనెల 7వ తేదీన నా కూతురు వివాహం జరగబోతుంది. మీ అందరూ తప్పకుండా హాజరై ఆశీర్వదించాలి" కార్యకర్తలకు పిలుపునిచ్చారు., కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటానని వారి కూతుళ్లు, చెల్లెళ్ల పెళ్లిళ్లకు తనవంతుగా ఆర్థిక సాయం అందించేందుకు సిద్ధమని హామీ ఇచ్చారు. ఇది విన్న కార్యకర్తలు , ఆత్మీయతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంగారెడ్డి నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు, నాలుగు జెడ్పిటీసీలు, నాలుగు ఎంపీపీ స్థానాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నాడు"పార్టీ అధికారంలో లేకున్నా, మన ప్రియతమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సభను విజయవంతం చేసాం ఇప్పుడు పార్టీ అధికారంలో ఉంది%% ఈ సమయం మనదే" అంటూ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి. నరసింహారెడ్డి. ప్రభుదాస్. నర్సింలు. నరసింహారెడ్డి. మల్లారెడ్డి. వెంకటేశం గౌడ్. అనిల్. సునీల్. నియోజవర్గ స్తాయి కార్యకర్తలు నాయకులు పార్టీ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు



# లైన్స్ క్లబ్ ఆఫ్ వట్టిపల్లి వారి, ఆధ్వర్యంలో ఆపిల్ ఫ్రూట్ జ్యూస్ పంపిణీ.

**వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని నాగులపల్లి గ్రామంలో గల, ప్రాథమికోన్నత పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రంలో గల విద్యార్థినీ విద్యార్థులకు, లైన్స్ క్లబ్ ఆఫ్ వట్పల్లి వారు ,ఆపిల్ ఫ్రూట్ జ్యూస్ పంపిణీ చేసినారు. క్లబ్ మెంబర్లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పండ్లు ,పండ్ల రసాల యొక్క ప్రాముఖ్యత తెలిపినారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ఏ సీజన్లో దొరికిన పండ్లు ఆసీజన్ లో తినాలని, కూరగాయలు, పప్పులు, గుడ్లు, పాలు ,ఆకుకూరలు, భుజించడం చేత ఆరోగ్యము బాగుంటుంది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధేశ్వర్, టీచర్లు, క్లబ్ మెంబర్లు, కే పెద్దన్న మొయినుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, అఖిల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్యతకు చిహ్నం భారత్

(మొదటి పేజీ తరువాయి..)

వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరించారు.స్టాట్యూ ఆఫ్ యూనిటీ' యొక్క విశిష్టతను గౌరవ అతిథి, గుజరాత్ ప్రభుత్వ ఇండెక్స్- సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్ సంజయ్ జోషి వివరించారు. ఐక్యతా స్ఫూర్తిని పొందడం కోసం గుజరాత్ లో నెలకొల్పిన సర్దార్ పటేల్ స్మారక నివాళిని సందర్శించమని విద్యార్థులను జోషి ప్రోత్సహించారు. సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ శ్రీ కె. శ్యామ్ ప్రసాద్ పటేల్ నాయకత్వం గురించి ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు, ఆయనపై రాజ్ మోహన్ గాంధీ రచించిన పుస్తక ప్రతులను వేదికపైనున్న ప్రముఖులకు బహుకరించారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంలో అతిథులను సభకు పరిచయం చేయడంతో పాటు గీతం పురోగతిని సోదాహరణంగా వివరించారు.దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ పండితులు, ఆలోచనాపరులు ఈ రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు. వీరిలో గుజరాత్ లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వసంత్ కుమార్ ఆర్ పటేల్, తెలంగాణలోని ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఇన్-ఛార్జ్ రిజిస్ట్రార్ అండ్ డీన్ ప్రొఫెసర్ షీలా రెడ్డి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి. నాగరాజుబీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి, ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి: యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డి తదితరులున్నారు.సర్దార్ పటేల్ రైతుల పట్ల చూపిన దార్శనికత, భారతదేశ గ్రామీణ, వ్యవసాయ పరివర్తనకు దాని ఔచిత్యంతో పాటు జాతీయ ఐక్యతను పెంపొందించడంలో దాని సహకారంపై చర్చించడానికి విద్యావేత్తలు, సామాజికవేత్తలు, పరిశోధకులకు ఈ సెమినార్ ఒక వేదికను అందిస్తోంది.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ జిల్లా విద్యధికారి వెంకటేశ్వర్లు

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని గురుకుల పాఠశాల తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ కార్యదర్శి రమణ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను తనిఖీ లో భాగంగా పాఠశాల పరిసరాలను, డైనింగ్ హాల్ లో విద్యార్థులతో భోజనం చేయడం జరిగింది. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను మూల్యాంకనం చేయడం జరిగింది తర్వాత ఆన్లైన్ తరగతులను పర్యవేక్షణ చేశారు. విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్య అవసరమనిపాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురభి చైతన్య సార్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రజిత, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయతర బృందం పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యలకు త్వరిత పరిష్కారం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి. ఈ సందర్భంగా తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత శాఖల అధికారుల వద్దకు వెళ్లి వినిపించుకుని పరిష్కరించుకునేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ సోమవారం జరిగిన కార్యక్రమంలో మొత్తం 14 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో 12 దరఖాస్తుల సమస్యలకు తక్షణమే పరిష్కారం లభించిందని వివరించారు. కార్యక్రమానికి వివిధ శాఖల అధికారుల్లో 12 మంది హాజరైనట్లు తెలిపారు.మండల ప్రజలు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ అశోక్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో సత్తయ్య. ఎంపీ ఓ శ్రీనివాస్. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని పోల్కంపల్లి బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని సంగమేశ్వర్ సోదరుడు బోయిని అన్నపూర్ణ ఆంజనేయులు చిన్నారుల నూతన వస్త్రాలంకరణ మహోత్సవం సదాశివపేటలోని ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్, మునిపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతార సాయికుమార్, మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతురి శశి కుమార్, మునిపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి పాండు, గౌడిగామా శివ శంకర్, మండల యువత అధ్యక్షులు ఆనందరావు, మండల మైనార్టీ అధ్యక్షులు మౌలానా, మండల నాయకులు పిల్లోడి నాగేష్, ఎఎంసి మాజీ డైరెక్టర్ కుమ్మరి శేఖర్, పోలీస్ వీరన్న, శ్రీకాంత్, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు..



## జోరుగా వర్షం రహదారులు జలమయం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్ ...**

అమీన్ పూర్ పట్టణ పరిధిలో సోమవారం సాయంకాలం దంచి కొట్టిన వర్షం, రహదారులన్ని జలమయం, నిలిచిపోయిన ట్రాఫిక్, ఇబ్బందులు పడ్డ, ప్రయాణికులు, ఒక్కసారిగా వర్షం హఠాత్తుగా రావడంతో చల్లబడ్డ వాతావరణం, పగలంతా ఎండ వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడ్డ కాలనీల ప్రజలు, సాయంకాలం కాగానే వర్షం, రావడంతో వాతావరణం అంతా చల్లబడింది. కాలనీలకు వెళ్లే రహదారులని జలమయం కావడంతో కాస్త వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## తల్లి పాలతో బలమైన భవిష్యత్ం - తల్లిపాల వారోత్సవాలు,

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

### పోషకాహార దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన డి ఆర్ ఓ పద్మజ రాణి



తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం పోస్టర్లను డి ఆర్ ఓ పద్మజ రాణి , జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి లలితా కుమారి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. నాగనిర్మల, సంబంధిత అధికారులతో కలిసి సోమవారం నాడు కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ పద్మజ రాణి మాట్లాడుతూ... తల్లి పాలు త్రాగడం వల్లన శిశువుల ఎదుగుదల బాగుంటుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా బరువు తక్కువగా పుట్టిన శిశువులకు తల్లి పాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . ఆగస్టు నెలలో తల్లి పాల వారోత్సవాలు , పోషకాహార దినోత్సవం జరుపుకుంటారని, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని ప్రపంచ తల్లిపాల వారంగా కూడా పిలుస్తారన్నారు . ఈ వారం తల్లి పాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదలకు తల్లి పాలు ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడం జరుగుతుందని, తల్లి పాల వారోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలను ప్రోత్సహించడానికి ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. ఈ వారంలో తల్లి పాల ప్రాముఖ్యత, అందులో ఉన్న పోషక విలువలు, శిశువులకు తల్లి పాలు అందించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు . అదే విధంగా, పోషకాహార దినోత్సవం ద్వారా చిన్నారుల్లో పెరుగుదలకు అవసరమైన పోషకాహారం ప్రాధాన్యతను అవగాహన కార్యక్రమాలద్వారా వివరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ,సి డి పి ఓ లు తదితరులు పాల్గొన్నారు .

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలి:

**హైదరాబాద్/సంగారెడ్డి, ఆగస్ట్ 4 (మేజర్ న్యూస్):**

పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగారు. అసెంబ్లీ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఈ నిరసనలో సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ౧ “పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంగా తెలిపింది. అయినప్పటికీ స్పీకర్ ఇప్పటి వరకు చర్య తీసుకోకపోవడం బాధాకరం. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత సభాపతిపై ఉంది. వెంటనే ఈ పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి ప్రజల విశ్వాసానికి గౌరవం కలిగించాలని కోరుతున్నాం,” అని పేర్కొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆయనకు వినతిపత్రం అందించారు.ఈ నిరసనలో పలువురు బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పార్టీ విధేయతకే కాకుండా ప్రజాస్వామ్యానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.
























# విద్యార్థులకు టై,బెల్ట్,ఐడి కార్డుల అందజేత.

**చేర్యాల మేజర్ న్యూస్....**

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికీ టై,బెల్ట్ మరియు ఐడి కార్డులను ల్యాగల అనిల్ కుమార్ పంపిణీ చేశారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ సొంత గ్రామం మరియు చదువుకున్న పాఠశాల విద్యార్థులందరికీ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.గిరికార్ కిషన్ మాట్లాడుతూ టై, బెల్ట్ మరియు ఐడి కార్డులను అందించిన అనిల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి. ఆయిల్ రెడ్డి, కర్రోళ్ల విజయ్ కుమార్,ఆర్. సంధ్యారాణి, స్వరూప ,కవిత, విద్యార్థులు తల్లిదండ్రులు కొక్కొండ వినోద్, కొక్కొండ తిరుపతి, లింగంపల్లి సురేందర్, ల్యాగల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమాత్యా అటెన్షన్ ప్లీజ్...!

**ఉత్తమన్నా మా సాగునీటి గోస వినపడటం లేదా...?**
**కాంగ్రెస్ పాలనలో సాగునీటి రంగం హరిగోస**
**కాళేశ్వరంపై విషప్రచారం మాని నీళ్లు అందేల చూడాలి**
**సాగునీటి కోసం మరో ఉద్యమం**
**నత్తనడకన సాగుతున్న మినీ పంప్ హౌజ్,పైప్ లైన్ పనులు**
**ఎల్లారెడ్డిపేటలోని మినిపంప్ హౌజ్ పనుల పరిశీలన**
**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**తొగుట, మేజర్ న్యూస్....**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లవుతుంది. వ్యవసాయమే జీవనమైన మా దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ఉప కాలువలు నిర్మించాలని ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టించుకోవడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇర్కోడు పైపుడ్ ఇరిగేషన్ కు సంబంధించి ఎల్లారెడ్డిపేటలోని మినీపంప్ హౌజ్ పనులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ ఎస్సీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నాలుగేళ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మొదలు కొని కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు పనులు పూర్తి చేయడం జరిగిందని, రేవంత్ సర్కార్ మాత్రం రెండేళ్లలో పూచిక పుల్లంత పనికూడా చేయడం లేదని విమర్శించారు కేసీఆర్ హాయాంలో ఇర్కోడ్ పైపుడ్ ఇరిగేషన్ కు సంబంధించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండేళ్లుగా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో 21 గ్రామాల రైతులు ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ద్వారా 21 గ్రామాలలో 17385 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.. ఎల్లారెడ్డిపేటలోని ఫైపుడ్ ఇరిగేషన్ నెట్వర్క్ మినీ పంప్ హౌజ్ ను ఎల్లారెడ్డిపేట వద్ద గల తాము అధికారులతో సమీక్ష నిర్వహించినా పనులు నత్తనడకన సాగుతున్నాయని, బిల్లులు తీసుకొని పనిచేయడం లేదన్నారు..ఎల్లారెడ్డిపేటలోని మినీ పంప్ హౌజ్లో సబ్ స్టేషన్, పంప్ వ్యవస్థ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లలో పనిచేసినట్లు నలుగురు కార్మికులతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలా పనులు సాగితే రెండేళ్లయినా సాగునీళ్లు వచ్చే పరిస్థితి లేదన్నారు దుబ్బాక నియోజకవర్గం అంటేనే వ్యవసాయ ఆధార నియోజకవర్గమని, సాగునీళ్లు లేకుంటే వ్యవసాయం సాగదన్నారు. భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంపై దృష్టి సారించాలని, పెండింగ్లో ఉన్న ఉప కాలువలను వెంటనే పూర్తిచేయాలని, పైపుడ్ ఇరిగేషన్ నెట్వర్కు పూర్తి చేయాలని ఆయన కోరారు. కేసీఆర్ హాయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మీద విషప్రచారం మానుకొని మల్లన్న సాగర్ లోకి నీళ్లు వచ్చేలా చూడాలని కోరారు వర్షాభావ పరిస్థితుల మూలంగా పంటలు ఎండిపోతున్నాయని, మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. సాగునీటి సమస్యపై ప్రభుత్వం స్పంధించని పక్షంలో దుబ్బాక నియోజకవర్గ రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, సచివాలయంను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## కుర్మ యాదగిరి కి ఎమ్మెల్యే పరామర్శ

తొగుట సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య లు పరామర్శించారు. యాదగిరి తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకున్న వారు యాదగిరిని కలిసి మనోధైర్యం అందించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, దుబ్బాక పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణాగౌడ్, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వెల్బుల స్వామి, కలీమోద్దీన్, బొదనం కనకయ్య, చేపూరి శేఖర్ గౌడ్, కొమ్ము శరత్, మంగ నర్సింహులు, మధుసుధన్ రెడ్డి,, రాజిరెడ్డి, రాజశేఖర్, బైరాగౌడ్, పులిరాజు, నరేందర్ గౌడ్, వెంకట్ గౌడ్, అశోక్, మంగలి యాదగిరి తదితరులు ఉన్నారు.

# దళితులపై దాడి చేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలి

## జిల్లా అడిషనల్ ఎస్పీకి విన్నపం
## దళిత బహుజన ఫ్రంట్ డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

దళితులపై దాడి చేసిన బైంసా,చేగుంట పోలీసులపై కేసులు నమోదు చేయాలని జిల్లా అడిషనల్ ఎస్పీ కి వినతి పత్రం సమర్పించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూరం గ్రామానికి చెందిన దళితులపై దాడి చేసిన చేగుంట ,బైంసా పోలీసులపై హత్యా నేరంతో పాటు, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని జిల్లా అడిషనల్ ఎస్.పి మహెందర్ కు బాధితులు విన్నవించారు.దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి శంకర్ ,జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ అధ్వర్యంలో సోమవారంనాడు జిల్లా ఎస్.పి కార్యాలయంలో అడిషన్ ల్ ఎస్పికి మహెందర్ కు బి.కొండాపూర్ దళితులు వినతిపత్రం అందజేశారు.ఇందుకు అడిషనల్ ఎస్ పి మహెందర్ స్పందిస్తూ తుప్రాన్ డిఎస్ పి తో విచారణ జరిపిస్తామని హమి ఇచ్చారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి .శంకర్ మాట్లాడుతూ జూన్ 18న బైంసా పోలీసులు ఒక కేసు విచారణ పేరుతో మఫ్టిలో వచ్చి దళిత యువకుడై సురేష్ కు మరో యువకుడితో పెట్రోల్ తీసుకురమ్మని ఫోన్ చేసి పిలిపించుకొని విచక్షణ రహితంగా చిత్రహింసల గురి చేయడంతో బాలుడు భయపడి తప్పించుకొని తన ఇంటికి పరిగెత్తి తన తల్లిదండ్రులకు దళితవాడ ప్రజలకు చెప్పడంతో దళితులంతా బస్టాండ్ దగ్గరకు వచ్చి మఫ్టీలో వచ్చిన వారిని పట్టుకునేందుకు ప్రయత్నం చేయగా ఒక్కరు దొరికి మరో ముగ్గురు పరారయ్యారన్నారు.. దళితుల చేతికి చిక్కిన మఫ్టీ లో ఉన్న వ్యక్తి నేను పోలీసు అని చెప్పగానే దళితులందరూ ఆ వ్యక్తిని గ్రామ తాజా మాజి సర్పంచ్ కు అప్పగించారు. దాంతో గ్రామ సర్పంచ్ చేగుంట పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. చేగుంట పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండానే బంది అయినా పోలీస్ కానిస్టేబుల్ ను విడిపించి, బలవంతంగా తీసుకెళ్తా ఉంటే గ్రామస్తులు అడ్డుకొని అసలు దాడి చేసింది ఎవరు వచ్చిందెవరు ఎందుకు సురేష్ ను కొట్టారని నిలదీస్తే సమాధానం చెప్పకుండా చేగుంట పోలీసులు సైతం విచక్షణ రహితంగా లాఠీచార్జ్ చేసి దళితవాడపై తమ ప్రతాపాన్ని చూపారన్నారు. ఈ దాడిలో అనేక మంది దళితులకు మహిళలకు గాయాల య్యాయని, మఫ్టిలో వచ్చి దాడి చేసిన బైంసా పోలీసులను చేగుంట పోలీసులు రక్షించే పేరుతో పోలీసులపైననే దాడి చేశారని 8 మంది ళితుల పై హత్యాయత్నం కేసులు పెట్టి జైలుకు పంపారని అరోపించారు. 8 మందిలో ముగ్గురు మహిళ్లపై సైతం కేసు నమోదు చేశారని వివరించారు. దళిత మహిళ రత్న ను అరెస్టు సమయంలో మగ పోలీసులు వెంట్రుకలు పట్టి లాగి జిపులో బలవంతంగా తరలించారని,మహిళ అరెస్టు సమయంలో మహిళా కానిస్టేబుల్ ఉండాలన్న చట్ట నిబంధనలను చేగుంట పోలీసులు తుంగలో తొక్కి పోలీసులమని అధికారంతో అక్రమంగా వ్యవహరించి లాఠీచార్జ్ చేసి దళితులను అక్రమంగా అరెస్ట్ చేసి హత్యాయత్నం కేసులు పెట్టి జైలు పాలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు శంకర్ చెప్పారు .వృద్ధుడైన మైసయ్య పై కేసు నమోదు తో పాటు,తన కుటుంబాన్ని జైలుకు పంపారనే బెంగతో జూన్ 24 గుండె పోటుతో మరణించాడని శంకర్ అవేదన వ్యక్తం చేశారు.దళితులపైన పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసి దాడికి పాల్పడ్డ చెగుంట ఎస్ఐ చైతన్యరెడ్డి,బైంసా ట్రైని ఎస్.ఐ,కానిస్టేబుళ్ళ పై ఇ ఘటనలో పాల్గోన్న పోలీసులపై హత్యా నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచారాలనిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు . అధికా దుర్వినియోగానికి పాల్పడ్డ ఎస్ .ఐ ,ఇతర పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.బాధితులను పోలీస్ స్టేషన్ లోకి తీసుకెళ్లి అక్కడ ఎస్సై చైతన్య రెడ్డి మీ మాల మాదిగలు ఇక మారరు ఇట్ల ఉంటారని తన కుల, అధికార అధికారాన్ని ప్రదర్శించి దళితులపై తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. కనుక దళితులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు మొత్తం ఈ సంఘటన పైన సమగ్ర విచారణ జరిపేందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేక అధికారితో విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, జాతీయ ఎస్సీ కమిషన్ ,మానవ హక్కుల కమిషన్ లలో సైతం ఫిర్యాదు చేసి పోలీసులు అధికార దుర్వినియోగంపై పోరాటం చేస్తామని శంకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,బాధితులు బ్యాగరి చంద్రయ్య ,రత్న,సురేష్, సంజీవ్ డిబిఎఫ్ జిల్లా నాయకులు బ్యాగరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి కోసం మా పోరాటం

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి




**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కి అర్హులైన గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా అర్హులైన నిరుపేదలకు




వాటిని కేటాయించామని వారికి వెంటనే వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో పట్టేదారు పాసుబుక్ లభించింది

**శంకరంపేట మండలం చెన్నాపేట గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మి**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



భూ భారతి చట్టం ద్వారా జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో నా యొక్క భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం లభించిందని తాటికొండ లక్ష్మి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి హాల్లో శంకరంపేట మండలం చెన్నంపేట గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మి 01 ఎకరం 25 కుంటలు భూమికి సంబంధించిన ధరణిలో ఉన్న సమస్యలను భూ భారతి చట్టం ద్వారా నివృత్తి చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రేత్యేక చొరవ తీసుకున్నారు ఈరోజు ప్రజావాణి హాల్లో తాడికొండ లక్ష్మికి తన భూమికి సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకం కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని అర్హతలు ఉన్నవారికి ధరణి సమస్యను పరిష్కరించి భూ భారతి నిబంధనలను అనుసరిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా నిజమైన హక్కుదారులకు భూమిని చెందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ధరణిలో ఉన్న సమస్యను పరిష్కరించి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్న కలెక్టర్ గారికి తాటికొండ లక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాశీ జగద్గురుల సాన్నిధ్యమున ఇష్ట లింగార్చన

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం, చౌకి మఠం,జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ లో శ్రీమద్ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డా. చంద్రశేఖర శివాచార్య మహా స్వామి వారి శ్రావణమాస ధర్మ ప్రచార, అనుస్థాన, కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సదాశివపేట పట్టణం పెద్దమఠంలో మొట్టమొదటిగా పాదపూజ గావించుకొని తదుపరి చౌకీ మఠం చేరుకొని సామూహిక ఇష్ట లింగార్చన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు.ఈ కార్యక్రమంలో ష.బ్ర.108 శ్రీ గురు సిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వామి మరియు, ష.బ్ర 108 శ్రీ జ్ఞాన సిద్ధ ఓంకార్ శివాచార్య మహాస్వామి మాట్లాడుతూ శ్రావణ మాసం ఎంతో పవిత్రమైన మాసం ఈ మాసంలో గురువు ఉపదేశం ,గురు మంగళ ఆశీస్సులు ఎంతో శుభాన్ని కలిగిస్తాయి అని అన్నారు. అదేవిధంగా నేడు ఉదయము ప్రవచన కర్తగా విచ్చేసినటువంటి రంజోలు రాచయ్య స్వామి మాట్లాడుతూ కాశి జగద్గురువుల యొక్క విశిష్టతను శ్రావణమాసం యొక్క విశిష్టతను అదేవిధంగా సిద్ధాంత శిఖామణి యొక్క విశిష్టతను తెలియజేశారు. ప్రవచన కార్యక్రమం అనంతరం మహా మంగళహారతి జగద్గురువుల మంగళ ఆశీస్సులు ఇష్ట లింగ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భక్తులందరూ మహాప్రసాదం స్వీకరించినట్లు ప్రధానతంజావూరు కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మల్లికార్జున స్వామి జగద్గిరిగుట్ట, మహేష్ స్వామి సదాశివపేట, విజయ స్వామి మరి యు వీరేశైవ సమాజం గౌరవ అధ్య క్షులు బోడగామ శ్రీశైలం, కోశాధికారి పులిమామిడి వీరేశం, కోవూరు విజయకుమార్, గంతల బసవరాజు, సి.హెచ్ రాములు, ఉల్లిగడ్డల శివ కుమార్, సమాజ సభ్యులు భక్తులు, పాల్గొన్నారు.



## గ్రామ కార్యదర్శిపై కలెక్టర్ కు ఫిర్యాదు

**అందోల్ మేజర్ న్యూస్:**

తమ పట్టా భూమిలో అక్రమంగా రేకుల షెడ్డు వేసుకొని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, గ్రామ కార్యదర్శికి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, అతనిపైన తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అందోల్ మండలం తా డ్యానూర్ గ్రామ మాజీ సర్పంచ్ బోయిని లక్ష్మీ నర్సింలు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో గ్రామ కార్యదర్శి పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తమకు 2.33 ఎకరాల పట్టా భూమి ఉందని ఆమె తెలిపారు. తమ భూమిలో అక్రమంగా ఇతర ప్రాంతానికి చెందిన భీమ్ రావు అలియాస్ రాజు అనే వ్యక్తి రేకుల షెడ్డు వేసుకున్నాడని ఆమె తెలిపారు. రేకుల షెడ్డు ను తొలగించాలని తాము సూచించిన పట్టించుకోకపోవడంతో అందోల్ మండల ఎంపీడీవో, ఎంపిఓ, గ్రామ కార్యదర్శులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గత ఏప్రిల్ 25వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఎంపీఓ సోమనారాయణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శి పవన్ కుమార్ కు ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలిపారు. భీమ్ రావు కు ఇప్పటివరకు 3 నోటీసులు జారీ చేశారు తప్ప షెడ్డు తొలగించ లదని ఆమె వాపోయారు. మళ్లీ మండల కార్యాలయంలో సంప్రదించడంతో ఎం పి ఓ సోమనారాయణ జూలై 19న గ్రామ కార్యదర్శికి చర్యలు తీసుకోవాలని సూచించిన కార్యదర్శి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె తెలిపారు. కార్యదర్శి ఉద్దేశపూర్వకంగానే చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు. దీంతో రెండవసారి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బెస్మిట్ లెవెల్ బిల్లు ఒక్క లక్ష రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డినారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో సిర్గాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బెస్మిట్ లెవెల్ వరకు పూర్తి అయిన లబ్ధిదారులకు ఒక్క లక్ష రూపాయల చెక్కును సోమవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక ఎంతో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొన్నారని ఏది జరగాలన్న ఏది కావాలన్నా రేషన్ కార్డు అవసరం ఆరోగ్య శ్రీ కావాలన్నా ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా విద్యార్థుల విద్య కొరకు రేషన్ కార్డు అవసరం ఉందని ఇట్టి విషయం గమనించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ప్రజలకు అందిస్తే ఎక్కువ పథకాలు ఇవ్వాల్సి వస్తుందని రేషన్ కార్డులు ఇవ్వలేదని కానీ మా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు ఏ పార్టీ తో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రతి ఒక్క పథకం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంలో బాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను బహు పేదలకు అందిస్తున్నాం అని వారు అన్నారూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రెండు లక్షల కన్నా తక్కువ ఉన్న రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 9 రోజుల్లోనే 9000 కోట్ల రూపాయల ను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, పేద ప్రజల కోసం నాణ్యమైన సన్నబియ్యాన్ని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ఎమ్మార్వో మండలం ఎంపీడీవో ప్రభుత్వం ఉన్నత అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇందిరా మహిళల లబ్ధిదారులు మరియు రేషన్ కార్డు లబ్ధిదారులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు



# జోగిపేట కొత్త చెరువు పైపులు ధ్వంసం



## భాద్యులైన వారిపై చర్యలకు డిమాండ్

**అందోలు మేజర్ న్యూస్:**

సింగూరు నుంచి కాల్వల ద్వారా జోగిపేట కొత్త చెరువుకులోకి వచ్చే పైపును ఉద్దేశపూర్వకంగా కొందరు ధ్వంసం చేసి చెరువులోకి నీరు రాకుండా అడ్డుకోవడంతో చెరువు ఆయకట్టు దారులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు ద్వారా కొత్త చెరువులోకి నీరు వచ్చేలా ప్రభుత్వం పైపులైనును ఏర్పాటు చేసిందని ఆ నీటిని తమ వైపు మళ్లించుకునేందుకు పైపులను, సిమెంట్ కట్టడాలను ధ్వంసం చేసారని రైతులు అంటున్నారు. కొత్త చెరువులోకి నీరు రాకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం అందోల్ లో ఇరిగేషన్ కార్యాలయంలో జోగిపేట ప్రాంత రైతులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సింగూర్ కెనాల్ నుంచి పైపుల ద్వారా జోగిపేట కొత్త చెరువులోకి మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామం నుంచి నీళ్లు వస్తాయని, మాసానిపల్లి చెరువులోకి వెళ్లే కాల్వ కూడా వేరుగా ఉందని వారు పేర్కొన్నారు. జోగిపేట కొత్త చెరువులోకి నీరు రాకుండా మాసానిపల్లి గ్రామ రైతులు కొందరు అడ్డుపడి, రాత్రి వేళలో చెరువు పైపులైను, బిస్మిట్ గద్దెను ధ్వంసం చేశారని,. ఈ నెల 3న రాత్రికి చెరువు వద్ద తాము చేసిన పనులు కూడా పూర్తిగా ధ్వంసం చేసి చెరువులోకి నీళ్లు రాకుండా అడ్డుకున్న మాసానిపల్లి గ్రామస్తులు బంటు సత్యం, పోతుగంటి అంజయ్య, బంటు నవీన్, రొయ్యల శీను, గౌండ్ల అంజయ్యలపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు చేసారు. తాము ప్రశ్నిస్తే తమపై దాడికి ప్రయత్నించారని ఫిర్యాదులో రైతులు పేర్కొన్నారు. చెరువులోకి వచ్చే నీటిని అడ్డుకుంటున్నా వారిపై చర్యలు తీసుకొని, అధికారులు తమకు న్యాయం చేయాలని జోగిపేట కొత్తచెరువు ఆయకట్ట రైతులు కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి**



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన 5వార్డ్ కంజాలపూర్ నర్సమ్మ సాయిలు కి హాస్పిటల్ వైద్యుల ఖర్చులు కొరకు సీఎంఆర్ఎఫ్ 24000 వెయ్యిల రూపాయల చెక్కును సోమవారం లబ్ధిదారుకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు సోదరుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ రమేష్ చౌహన్ మాజీ సర్పంచ్ లు ఈశ్వరప్ప సంజీవ్ పటేల్ బీ.రాజు మాజీ ఎంపిటిసి అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## మండల వనరుల కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ డైరెక్టర్ రమణమూర్తి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల వనరుల కేంద్రాన్ని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ రమణమూర్తి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించి, ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు పెండింగ్‌లో ఉన్న ఆన్లైన్ పనులను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ వెంకటేశం, ఎంఈఓ దశరథ్ పాల్గొన్నారు.



## జిన్నారం , గడ్డపోతారం, బొల్లారంలో భారీ వర్షం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం, గడ్డపోతారం, బొల్లారం మున్సిపాలిటీలలో సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకాశం ఒక్కసారిగా మేఘావృతంగా మారి దాదాపు గంటసేపు ఏకధాటిగా వర్షం పడింది. ఉదయం నుంచి ఎండ వేడిమితో అల్లాడిన మున్సిపాలిటీ ప్రజలు సాయంత్రం మారిన వాతావరణంతో చల్లబడి వర్షం పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షంతో రహదారులు లోతట్టు ప్రాంతాలు పలు కాలనీలు జలమయంగా మారాయి.భారీ వర్షానికి జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. అరగంటసేపు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. పారిశ్రామిక వాడల్లో కురిసిన వర్షానికి రసాయన వ్యర్థ జలాలను పరిశ్రమల యాజమాన్యాలు బహిరంగంగా విచ్చలవిడిగా విడుదల చేశాయి

## కేతకీ సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



జర సంఘం మండలం గ్రామ%శీ%లో శ్రావణ మాస సోమవారం సందర్భంగా ప్రసిద్ధ కేతకి సంగమేశ్వర స్వామి ని సోమవారం దర్శించుకొని పూజలు చేసి హారతి ఆశీస్సులు తీసుకునీ వేద పండితుల మంత్రాచరణలతో ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప ఆలయ ఈవో నాయకులు మాజీ సర్పంచ్లు దిగంబర్ రెడ్డి సంజీవ్ పటేల్ విట్టల్ రావు నాయకులు రామ్ రెడ్డి సంగ రెడ్డి బీ.రాజు తదితరులు పాల్గొన్నారు

# నల్లవాగు కుడి కాలువల మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**కల్హేర్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలోని కిష్టపూర్ గ్రామ శివారులో గల నల్లవాగు ప్రాజెక్ట్ దిగువన ఉన్న కుడి కాలువ మరమత్తు పూడిక తీస్తున్న పనులను సోమవారం పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం కుడీ కాలువ ద్వారా పంటలు పండించుకుంటున్న రైతులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ కాలువ గురించి పట్టించుకున్న నాయకుడే లేడని కనీసం ఇటువైపు కన్ను పెట్టి కూడా చూడలేదని రైతులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో చెప్పుకొచ్చారు ఈ కాలువను కనీసం పూడిక కూడా తీయ లేకుండా ఈ కాలువను పనికి రాకుండా పొవడానికి కారణం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారే అని రైతులు ఆరోపించారు కానీ గతంలో వారు పూడిక తీసినట్టు పిచ్చి మొక్కలను నరికినట్టు కాలువను పరిశుభ్రం చేసినట్టు తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేయించి ఈ కాలువలపై పనిచేయకుండా బిల్లులను మాత్రం బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో బిల్లులను మంజూరు చేసుకున్నారు గతంలో మీ తండ్రిగారైన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఉన్నప్పుడు ఈ కాలువలను మరమ్మత్తు చేయించి నీటి ప్రవాహాన్ని వేగవంతం చేయించారు మళ్లీ మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే ఈ కాలువ మరమ్మత్తు జరుగుతుంది రైతులు ఎమ్మెల్యే తో చెప్పారు కల్హేర్ మండల రైతుల పట్ల ఇంత ప్రేమ చూపిస్తూ మాకు అన్ని విధాలు అండగా ఉంటున్న మీ కుటుంబానికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటామని రైతులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి సీనియర్ నాయకులు వినోద్ పాటిల్, మల్గొడ్డి తుకారం, కృష్ణ ముదిరాజ్, మల్గొడ్డి విట్టల్ నరసయ్య, నాగయ్య, బిందాస్, కల్హేర్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారూ

## గోవా మద్యం స్వాధీనం

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్**

గోవా నుండి హైదరాబాద్ కు తీసుకె ళ్తున్న గోవా మద్యాన్ని కంకోల్ టోల్ ప్లాజా వద్ద సంగారెడ్డి ఎక్సైజ్ అధికారులు పట్టుకొని స్వాధీనం చేసు కున్నారు. ఈ సందర్భంగా సోమ వారం నాడు మునిపల్లిమండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనా లను తనిఖీ చేసి గోవా కు చెందిన వివిధ బ్రాండ్ లకి సంబంధించిన 34 బాటిల్స్ (14.850) లిటర్స్ సుంకం చెల్లించని మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన గోవా మద్యాన్ని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ సీఐ శంకర్, వీరారెడ్డి, నజీర్ పాష, ఎస్సైలు అనుదీప్, హన్మంత్, సతీష్, సిబంది తదితరులు ఉన్నారు.

## శివనామ స్మరణతో మారు మ్రోగిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి లో గల శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో అఖండ శివనామస్మరణతో ఆలయ వీధులు మారుమ్రోగాయి భక్తులు వేల సంఖ్యలో పాల్గొని శివనామస్మరణ జపం చేస్తూ 12 గంటలు నిర్విరామంగా శివనామ శరణు ఘోషతో భక్తి పారవశ్యంతో మునిగితేలారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజ శర్మ శివకుమార్ మరియు ఆలయ సేవకులు భక్త బృందం పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి :

**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య.....**

జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐపి ఎస్ ఆదేశాల మేరకు రంగంపేట్ గ్రామ పరిధిలోని ఒక ఫామ్ హౌస్ లో కొందరు పేకాట ఆడుతునరానే సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీస్లు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం చేసి వారి వద్ద నుండి రూ. 32,206/- నగదు, 07 సెల్ ఫోన్లు మరియు 04 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పుట్టిన గడ్డ ఋణం తీర్చుకోవాలి

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**తొగుట మేజర్ న్యూస్:**

78 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నేటికీ విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్ష గా మారిందని, విద్య, వైద్యంను జాతియీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు..మండలంలోని ఘనపూర్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మనుమలు, మనుమరాలుఎండీ కరీమోద్దీన్, యాసీనుద్దీన్ అయేషా సుల్తానాలు తమ జన్మదినం సందర్భంగా విద్యార్థుల కు బ్యాగులు సమకూర్చగా ఆయనతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాకముందే కేపీఆర్ ట్రస్ట్ ద్వారా పాఠశాలల్లో పుస్తకాలు, బ్యాగ్ లు అందించడం జరిగిందని గుర్తు చేశారు..రాజకీయాలు పక్కన పెట్టి భావి భారత సమాజం కోసం ద్రుష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..విద్య, వైద్యం వ్యాపారం గా మారిందని వాటిని జాతీయీకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు..మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ జన్మదిన వేడుకల ఖర్చు ను ఇలా పేద విద్యార్థుల సహాయం కోసం మా మనుమలు, మనుమరాళ్లు ఖర్చు చేయడం సంతోషం గా ఉండన్నారు.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అంజలి ఎమ్మెల్యే తో పాటు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.. కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, దుబ్బాక పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణా గౌడ్, నాయకులు సికిందర్, చిలువేరి మల్లారెడ్డి, బోధనం కనకయ్య, కొమ్ము శరత్, కలీమోద్దీన్, వేల్పుల స్వామి, శేఖర్ గౌడ్, మంగ నర్సింలు, ఎల్లం, రాజిరెడ్డి, రాజశేఖర్, కిరణ్ కుమార్ రెడ్డి, నరేందర్ గౌడ్, రమేష్, అక్కం స్వామి,భైరాగౌడ్, అశోక్,దుబ్బాక కనకయ్య, వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు..




## ఎంపీ సహకారంతో సోలార్ లైట్ ఏర్పాటు:



**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య .....**

మెదక్ జిల్లా కొల్చారం మండల హెడ్ క్వార్టర్ సోమవారం కూరగాయల మార్కెట్ లో సోలార్ లైఫ్ ప్రారంభించారు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, కొల్చారం గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు తమ్మలి సంతోష్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు రాజు గారి కృష్ణ, మైనార్టీ మోర్చా ఎండి ఖలీల్, కొల్చారం తాజా మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, గ్రామ కారోబార్ వడ్ల ప్రభాకర్, ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ ఆశన్న గారి అంజయ్య, సంటయ్య, మోల్ సాబ్, చింతల కిష్టయ్య, చింతల రాములు, ఎండుగుల దుర్గయ్య, పిట్ల అరవింద్, మ్యాదరి యాదగిరి, చౌరీ గారి సంతోష్, గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు

## వర్షం మాటున పలు పరిశ్రమలు విష వాయువులు విడుదల

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్, గడ్డపోతారం మున్సిపల్, బొల్లారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో సోమవారం సాయంత్రం వర్షం మాటున పలు పరిశ్రమలు పెద్ద ఎత్తున విష వాయువులను ఫ్యాక్టరీ పొగ గొట్టాల ద్వారా వాతావరణం లోకి వాయు కాలుష్యం విడుదల చేస్తున్నారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వాయువులు సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని స్థానిక ప్రజల ముక్కుపూటలు అదిరేలా పలు పరిశ్రమలు విషవాయులు వదులుతున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల యదేచ్చగా బహిరంగ ప్రదేశాలలో విషవాయువుల విడుదల చేయడంపై అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమల పై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు

## సిఎంఆర్ఎఫ్ సహాయం నిధి పేదల పాలిటి వరం:

**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య.**

మెదక్ జిల్లా కొల్చారం మండలానికి 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులవారి మల్లేశం గౌడ్.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహకారంతో కొల్చారం మండలం వరిగుంతం కుడి చెరువు తాండ కు చెందిన రామావత్ సంతోష్ మరణించిన సందర్భంలో వారికి దావకానకైనా ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60 వేల రూపాయల చెక్కును సోమవారం కొల్చారం మండల కేంద్రంలో వారి భార్య అయిన రేణుకకు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పులిమామిడి రాజు తల్లి కన్నుమూత

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

రాజకీయ నాయకులు బిజెపి నేత పులిమామిడి రాజు తల్లి బాగమ్మ సోమవారం కన్నుమూశారు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పులి మామిడి రాజుకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం సదాశివపేటలో జరుగుతాయని వారి అనుచరులు వెల్లడించారు